నవతెలంగాణ

నిజామాబాద్

08 పేజీలు | సోమవారం 30 అక్టోబర్ 2023 | www.navatelangana.com



కొనే వారే బలి..
విక్రయించే వారిపై చర్యలేవి..?

- మద్యం విక్రయించే వారికి చుట్టాలుగా ఎక్సైజ్ చట్టాలు
- నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నా పట్టని అధికారులు

8లో...



బాల్కొండ బాద్‌షా ఎవరో?

- సోషలిస్టు పార్టీ నుంచి తొలి ఎమ్మెల్యేగా అనంత్‌రెడ్డి
- ఇప్పటికీ 16సార్లు ఎన్నికలు
- పదిసార్లు కాంగ్రెస్‌పార్టీకి పట్టం

8లో...



నేడు కేసీఆర్ రాక

- జుక్కల్, బాన్సువాడలో ప్రజాఆశీర్వాద సభలకు హాజరుకానున్న సీఎం




బాన్సువాడలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోచారం

నవతెలంగాణ-జుక్కల్/బాన్సువాడ

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జుక్కల్, బాన్సువాడలో 'ప్రజా ఆశీర్వాద సభలకు నేడు సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా ఇరు చోట్ల సభ ఏర్పాట్లను పార్టీ అభ్యర్థులు, నాయకులు పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లును అధికారులు పర్యవేక్షించారు.

బాన్సువాడ పట్టణంలోని వీక్లిమార్కెట్‌లో ఏర్పాట్లను పోచారం శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. నియోజకవర్గం నలుమూలల నుండి లక్ష మంది ప్రజలు హాజరవుతారని అందుకు అనుగుణంగా సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలని నాయకులకు సూచించారు. బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను పరిశీలించారు. సభా స్థలికి దగ్గరలో వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన రెండు స్థలాలను పరిశీలించారు. ప్రజలకు ఎండ తీవ్రత నుండి రక్షణ కోసం ప్రత్యేకంగా పెండల్స్ వేస్తున్నామని, చివరన కూర్చున్న వారికి కూడా సభా వేదిక కనిపించే విదంగా సిటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.



కుల పంచాయితీ

- ఏకగ్రీవ తీర్మానాల పట్ల ఆయా కులస్తుల గుర్రు
- ఏకపక్షంగా ఎలా చేస్తారంటూ.. గొడవలు
- ఎన్నికల వేళ.. సమ్మేళనాల పేరిట దావత్

2లో...

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాజకీయ పార్టీల కుల రాజకీయాలు.. ఆయా కులాల్లో కొత్త తలవంపులు తీసుకొస్తున్నాయి. పలువురు నాయకులు తమకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు ఇస్తున్నట్టు ప్రకటిస్తుండటంతో ఆయా కులాల్లోని సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది మంది మద్దతు ఇస్తే.. అందరూ ఇస్తున్నట్టు ప్రకటించుకోవడం సరికాదని, ఎలా ఏకగ్రీవంగా తీర్మానాలు ఇస్తారడా ఆయా కులాల్లో గొడవలు చోటుచేసుకుంటున్నాయి. గంపగుత్తగా ఓట్లు రాబట్టుకునేందుకు రాజకీయ పార్టీల నాయకులు కులాలను పెంచి పోషిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో...

పోస్టల్‌బ్యాలెట్ వినియోగించుకోవాలి

- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి


అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ విభాగాలకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలట్ సౌకర్యం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎయిర్ పోర్ట్, రైల్వే, భారత ఆహార సంస్థ , ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, అల్ ఇండియా రేడియో, విద్యుత్, వైద్య , కుటుంబ సంక్షేమం, రవాణ, పౌర సరఫరాలు, బిఎస్ఎన్ ఎల్, మీడియా , అగ్నిమాపక విభాగాలలో విధులలో నిమగ్నమై ఓటు హక్కును వినియోగించుకోలేని వారు మాత్రమే దరఖాస్తులను ఫారం -12 (డి) లో తమ పూర్తీ వివరాలతో సంబంధిత రిటర్నింగ్ అధికారులకు నవంబర్ 3 నుండి 7లోగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను రిటర్నింగ్ అధికారు లు, నోడల్ అధికారుల నుంచి పొందవచ్చని, ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డౌన్లోడ్

బాబ్లీ ప్రాజక్టు గేట్లు మూసివేత

నవతెలంగాణ-మెండోరా

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువన మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరినదిపై నిర్మించిన బాబ్లీప్రాజెక్టు గేట్లు ఆదివారం మూసివేశారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు ప్రతి సంవత్సరం జూలై 1వ తేదిన గేట్లను తెరిచి అక్టోబరు 29వ తేదిన మూసివేస్తారు. దీని ప్రకారం ఆదివారం కేంద్ర జలసంఘం, తెలంగాణ, మహారాష్ట్ర అధికారుల సమక్షంలో ప్రాజెక్టు యొక్క 14 గేట్లను మూసివేశారు. ప్రస్తుతం బాబ్లీ ప్రాజెక్టులో 0.41 టియంసిలు నీరు నిలకడగా ఉందని అధికారులు వెల్లడించారు.

తిరిగి మార్చి 1వ తేదీన గేట్లను తెరిచి 0.6 టీఎంసీల తాగు నీటి అవసరాల కోసం దిగువకు శ్రీరాంసాగర్‌లోకి విడుదల చేయాల్సి ఉంది. ప్రాజెక్టు నుండి పంటలకు సాగునీరు విడుదల అవుతుండగా ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 90 టియంసి లు నీరు నిలకడగా ఉంది.




ప్రాజెక్టు వద్ద అధికారులు

ఈ కార్యక్రమంలో అధికారులు ఇ.వెంకటేశ్వర్లు ఇఇ సిడబ్ల్యుసి, సి.ఆర్. బన్సోద్ నాందేడ్, చక్రపాణి, వంశీ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గెలిస్తే.. కాంగ్రెస్‌ను వీడను

- డబ్బులకు అమ్ముడుపోను : మదన్‌మోహన్‌రావు
- 18 సర్వేల తర్వాతే పార్టీ టికెట్ ఇచ్చినట్టు వెల్లడి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



మాట్లాడుతున్న మదన్‌మోహన్‌రావు

రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడి నియోజకవర్గం ఎల్లారెడ్డి అని, తాను ఇక్కడి నుంచి గెలిచిన తర్వాత పేదలకు ఇండ్ల నిర్మాణానికి, యువత ఉపాధికి, పేదరిక నిర్మూలనకోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి మదన్‌మోహన్ తెలిపారు. తాను గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ వీడబోనని, డబ్బులకు అమ్ముడుబోనని అన్నారు. దేవుడిచ్చినంత వరకు తనకు అమెరికాలో కంపెనీలు, భూములు ఉన్నాయని ఒక్క రూపాయి ఆశించవద్దని తన భార్య పిల్లలు తనతో హామీ తీసుకున్నారని తెలిపారు. పార్టీ టికెట్ కేటాయించిన తర్వాత ఎల్లారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశం అనంతరం మిగతా 2లో...

కుల పంచాయితీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. కొన్ని చోట్ల ఇంటింటికి, వాడవాడకు ప్రచారం చేస్తుంటే.. మరికొన్ని చోట్ల.. గంపగుత్త ఓట్ల కోసం కుల సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కొందరు అభ్యర్థులు ఒక అడుగు ముందుకు వేసి.. సమ్మేళనాల పేరిట ఏకగ్రీవ తీర్మానాల పేరిట ఆయా కులాల వారు సంపూర్ణ మద్దతు తెలియజేశారంటూ ప్రచారం చేస్తున్నారు.ఈ క్రమంలో ఏకగ్రీవ తీర్మానాలు ఆయా కులాల్లో కొత్త పంచాయితీలకు తెరలేపుతున్నాయి.

కొందరి అభిప్రాయం అందిరికి ఆపాదింపు..

ఏకగ్రీవ తీర్మానాలు ఆయా కులాల్లో పంచాయితీలకు తెరలేపుతున్నాయి. కులాల వారీగా ఒకేతాటిపై ఉన్నప్పటికీ రాజకీయాల పరంగా వేర్వేరు అభిప్రాయాలతో ఉన్నా.. ఏకగ్రీవం అంటూ ఒక పార్టీకి మద్దతు ఎలా తెలియజేస్తారని ఘర్షణలకు కారణమవుతున్నాయి.

గెలిస్తే.. కాంగ్రెస్‌ను వీడను

-మొదిటి పేజీ తరువాయి

మాట్లాడారు. అంతకుముందు ఎల్లారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. వర్షం వస్తే కొత్త నీరు వస్తుందని బీఆర్ఎస్ లాంటి పాతనీరు వెళ్లిపోతుందని చెప్పారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కార్యకర్తలు సైనికుల పనిచేసే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాబోయే 30 రోజులు రాత్రి పగలు లేకుండా సైనికుల కార్యకర్తలు కష్టపడాలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతానని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డిలో 18 సర్వేలు నిర్వహిస్తే అన్ని సర్వేలల్లో మదన్మోహన్‌రావుకు ఆదరణ లభించిందని అందుకే ఎమ్మెల్యే టికెట్ దొరికిందని చెప్పారు.

పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం మండల బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు దివిటి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలంలోని సజ్జనపల్లి ఎక్కపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు రైతులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిద్ధారెడ్డి, సర్పంచులు పుట్టి పోచయ్య, నాగరాజు, పర్వయ్య, రాజయ్య, వెంకట్ గౌడ్, మల్లేశం, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వరి, సోయా బీన్, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈఒలు ప్రియాంక, రూప మాట్లాడుతూ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకొని లబ్దిపొందాలని సూచించారు. పంటలకు ఇక్కడే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కావున రైతులు తమ పంటలను నేరుగా కొనుగోలు కేంద్రాలను తరలించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం మద్దతు ధర గ్రేడ్ ఏ 2203 గ్రేడ్ బి 2183,సోయా బీన్ మద్దతు ధర రూ.4600, మొక్క జొన్నధర 2090 ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పెద్ద కొడప్ గల్ ,కాస్లాబాద్ తక్కడ పల్లి, రాజాపూర్లో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- స్కూటర్‌ను ఢీకొట్టిన కారు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటన డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం(బి) గ్రామంలోని పెట్రోల్‌బంక్ సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై మహేష్ వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని పవన్‌నగర్‌కు చెందిన కాల బాలాజీ (29) శనివారం రాత్రి హొండా యాక్టివా బైక్‌పై కొప్పుల సుమలత అలియాస్ జ్యోతితో నిజామాబాద్ నుంచి డిచ్ పల్లి వైపు వెళ్తున్నారు. మార్గమధ్యలోని ధర్మారం బి పెట్రోల్ బంకు వద్ద వెనుక నుండి అతివేగంగా వచ్చిన కారు బైక్ ను ఢీకొనడంతో బాలాజీకి తీవ్ర గాయాలై ఘటన స్థలంలోనే మృతిచెందాడు. వెనుక కూర్చున్న సుమలతకు తీవ్రగాయలు కావడంతో చికిత్స నిమిత్తం 108లో అంబులెన్స్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాగా చికిత్స పొందుతూ సుమలత (27) మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన కారులో ముగ్గురు ఉండగా దీనిలో ఇందల్ వాయి గ్రామానికి చెందిన రజనీకాంత్, గంగారాం తండాకు చెందిన షేక్ ఖాజు లు మృతికి కారణమయ్యరని, కారు లో ఉన్న ముగ్గురు పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని మృతుడి తల్లి కాల సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు.



ప్రమాదానికి కారణమైన కారు..



మృతిచెందిన బాలాజీ, సుమలత

బీసీలను విస్మరిస్తే గుణపాఠం చెబుతాం

నవతెలంగాణ-తాడ్వాయి

వివిధ రాజకీయ పార్టీలు త్వరలో రాబోయే ఎన్నికల్లో బీసీలకు తగిన సీట్లు కేటాయించలేదని అలాంటి పార్టీలకు తగిన గుణపాటమే చెబుతామని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ ముదిరాజ్ హెచ్చరించారు. తాడ్వాయి మండల కేంద్రంలో ఆయన ఆదివారం బీసీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించలేని పార్టీలకు గట్టి షాక్కు తగులుతుందని తెలిపారు. రాష్ట్రంలో 60 శాతం బీసీలు ఉంటే బీసీలకు కేవలం 20 శాతం సీట్లు మాత్రమే కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలను అన్ని రంగాల్లో అణగదొక్కుతున్న పార్టీలను బీసీలు ఈ ఎన్నికల్లో విస్మరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్ ,ప్రధాన కార్యదర్శి మహేష్ ,ఉపాధ్యక్షులు నరేష్, ప్రసాద్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ఆటోడ్రైవర్‌లతో మాట్లాడుతున్న ఎస్ఐ

నవతెలంగాణ-తాడ్వాయి

ఆటో డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాడ్వాయి ఎస్సై ఆంజనేయులు తెలిపారు. తాడ్వాయిలో ఆదివారం పలు ఆటోలకు నెంబర్‌లు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ప్రతి ఆటోకు సరైన కాగితాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

మరోసారి కేసీఆర్ సర్కార్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్ ప్రత్యేక పూజలు చేసి శ్రీ ఆంజనేయ స్వామి ని దర్శించుకొని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ స్కార్ రాబోతోందని అన్నారు. కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెల్పించాలని కోరారు. చెప్పిందే చేస్తామని, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ రాధ బలరాం, జడ్పీటీసీ శంకర్ నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యులు తనాజీ రావు, గాంధారి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్‌బ్యాలెట్ వినియోగించుకోవాలి

-మొదిటి పేజీ తరువాయి

చేసుకోవచ్చని అయన తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరము రిటర్నింగ్ అధికారులు అబ్‌సెంట్ లిస్టులను లను తయారు చేస్తారని, దరఖాస్తులోని వివరాలను ఎలక్టోరల్ రోల్ లోని వివరాలతో సరిపోల్చిన పిదప అర్హత గల ఓటర్ల లిస్టులను తయారు చేసి వారికి పోస్టల్ బ్యాలట్ పత్రాలను అందచేస్తారని తెలిపారు. తదుపరి వారు రిటర్నింగ్ అధికారి కార్యాలములో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ వోటింగ్ సెంటర్ (పివిసి) లలో ఓటు వేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఓటింగ్ కేంద్రాలు, సమయ వివరాలు దరఖాస్తులలోని మొబైల్ నెంబర్లకు లేదా బూత్ లెవెల్ అధికారుల ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ సదుపాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారు పోలింగ్ బూతులతో ఓటు అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని వారు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటే బాగుంటుందని కలెక్టర్ సూచించారు. పోస్టల్ బాలట్ ప్రక్రియ పోలింగ్ తేదీకి ముందు మూడు రోజులలో పూర్తి చేయనున్నట్టు తెలిపారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని తలమడ్ల గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా సంఘం అధ్యక్షుడు సావు సాని సంపత్ రెడ్డి, ఉపాధ్యాక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, కోశాధికారి సావుసాని సాయి రెడ్డి, సలహాదారు రాజిరెడ్డి, శివకుమార్, రవీందర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, అలకొండ రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని నమ్మకాన్ని కాపాడుతానని సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ వైస్‌చైర్మన్‌కు పరామర్శ

నవతెలంగాణ-మాచారెడ్డి



మండలం లోని లక్ష్మీ రావులపల్లి గ్రామంలో మాచారెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉగ్రవాయి లక్ష్మా గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి పమర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు పగడాల బాలచంద్రం, ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నర్సింలు తదితరులున్నారు.

అభివృద్ధి చేసిన వారికే మా ఓటు

- కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానాలు
- యువత బలం తోడైతే అభివృద్ధి పరుగులు పెడుతుంది
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలం రామన్న పేట గ్రామ దేవాంగ సంఘం కమ్యూనిటీ సభ్యులు, కమ్మర్‌పల్లి మండలం నాగాపూర్ గ్రామ కుర్మయాదవ సంఘ సభ్యులు పలువురు అభివృద్ధి చేసిన వేములకే మా ఓటు అంటూ ఏకగ్రీవ తీర్మానాలు చేసిన కాపీలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, స్థానిక మండల నాయకులకు అందజేశారు. వారికి మంత్రి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పలువురు క్రిస్టియన్ సోదర, సోదరీ మణులు మంత్రి వేములను ఆశీర్వదిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారీ మెజారిటీతో విజయం సాధించాలని పలువురు మహిళలు ఆకాంక్షించారు.

మోర్తాడ్ మండల కేంద్రం తుక్కూరి వాడకు



మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

చెందిన బీజేపీ, కాంగ్రెస్ యువకులు, మిత్రాస్ యూత్ సభ్యులు, దొన్కల్ గ్రామం నుండి హనుమాన్ యూత్ అసోసియేషన్ యువకులు, కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి లక్ష్మి, పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ నుండి కింగ్స్ యూత్, మహా శక్తి, అంబేద్కర్ యూత్, పవర్ యూత్, గల్లీ బాయ్స్, వెపన్స్ యూత్, ఈగల్ యూత్, ప్రొఫెషనల్ యూత్, లినోస్ పవర్, షైనింగ్ స్టార్స్, వినాయక్ యూత్ లకు చెందిన నవీన్, రాజు, రాజేందర్, అన్వేష్, నరేష్, అశ్వానంద్, లడ్డు నవీన్, రఘు యూత్ సభ్యుల అధ్వర్యంలో సుమారు 300 మంది యువకులు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన వేముల కే తమ సంపూర్ణ మద్దతు అంటూ మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి వైపు ఉంటామనే యువత నిర్ణయం శుభపరిణామమని, తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. యువత ఆలోచన మంచి సమాజ నిర్మాణానికి నాంది అన్నారు. యువత బలం తోడైతే బాల్కొండలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మంత్రి తెలిపారు. వారికి అన్ని సమయాల్లో అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేసిఆర్ సభ కోసం ముమ్మర ఏర్పాట్లు

- నవంబర్ 2న వేల్పూర్ స్పైస్ పార్క్ వేదికగా సీఎం బహిరంగ సభ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నవంబర్ 2న బాల్కొండ నియోజకవర్గంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వేల్పూర్ మండలంలోని స్పైస్ పార్క్ వేదికగా జరగనున్న సభ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాల్కొండ నియోజకవర్గ నలుమూలల నుండి వేలాదిగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా జరుగుతున్న ఏర్పాట్లలో పలు సూచనలు చేశారు. సీఎం సభాస్థలి, పార్కింగ్, హెలిప్యాడ్ ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఈ సందర్భంగా సభా ఏర్పాటు పరిశీలకులకు పలు సూచనలు చేశారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షునికి సన్మానం



వ్యవస్థాపక అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్వర్యంలో ఇటీవలే లయన్స్ క్లబ్ ఇంటర్నేషల్ ఫౌండేషన్‌కు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి వెయ్యి డాలర్లు ఇండియన్ అమౌంట్ 84వేలు డొనేట్ చేయడం జరిగిందని లయన్స్ గ్రీన్ అధ్యక్షులు గుజరాతి ప్రకాష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా పూల మాల, శాలువా, జ్ఞాపికతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగిందనీ కార్యదర్శి అల్జాపూర్ రాజేష్, కోశాధికారి టీచర్ నరేందర్ తెలిపారు. నివేదన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ లో సమాజ సేవ చేయాలి అనుకునేవారు మెంబర్షిప్ తీసుకుని తద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ దాచేపల్లి సంతోష, మాజి జోనల్ ఛైర్మన్ డి. కే. రాజేష్, మాజి అధ్యక్షులు చేపుర్ గణేష్, ప్రతినిధులు లీడర్ శ్రీనివాస్, నసీర్ భాయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ - ముప్కాల్

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్మన్‌గా డాక్టర్ బద్దం మధుశేఖర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం భీంగల్ లో జరిగే అభినందన సభను విజయవంతం చేయాలని ముప్కాల్ దళిత ఐక్య సంఘటన నాయకులు గద్దల రమేష్, టి.సాయన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. భీంగల్ మండల కేంద్రంలోని 'సహస్ర కన్వెన్షన్ హాల్'లో అభినందన సభ ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి బాల్కొండ మండలం నుంచి దళితులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంచిర్యాల సర్పంచ్ మట్ట సందీప్, నల్లూరు ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, గద్దల గంగారాం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

- న్యాక్ సంస్థ ప్రతినిధి సరోజ

నవతెలంగాణ-ఆర్మూర్

కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని చేసుకోవాలని న్యాక్ సంస్థ ప్రతినిధి సరోజ ఆదివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మిక శాఖ ఆధ్వర్యంలో న్యాక్ సంస్థ ద్వారా నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ జిల్లా డైరెక్టర్ ప్రభాకర్ పర్యవేక్షణలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నర్విహిస్తున్నట్టు చెప్పారు. వారు చేసే పనులలో నైపుణ్యత సాధించడానికి, ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అవగాహన కోసం ఉచితంగా 15 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈమేరకు ఆదివారి పట్టణంలోని రెండోవార్డులో వడ్డెర కాలనీలోగల వడ్డెర సంఘంలో సంస్థ ప్రతినిధి సరోజ దరఖాస్తులు తీసుకొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖ న్యాయవాది, మున్సిపల్ కౌన్సిలర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు సంగీతా ఖాందేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి



దరఖాస్తు తీసుకుంటున్న ప్రతినిధి సరోజ

పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్మిక శాఖలో సభ్యత్వం ఉన్న భవన నిర్మాణ కార్మికులు కార్డులు కలిగి ఉన్నవారు పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్మిక శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు సత్యం ఖాందేష్, దండుగుల వెంకటి, మక్కల సాయిలు, జాగృతి నియోజకవర్గ కన్వీనర్ మక్కల సాయినాథ్, భాండారి నరేశ్, భూమేష్, మల్లేష్, వెంకటి, సాయిలు, మేతాబ్ సింగ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జెసిఐ ఇందూర్‌కు జెసిఐ వారోత్సవాల అవార్డు



అవార్డును అందుకుంటున్న జోన్ అధ్యక్షురాలు విధి గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 27, 28న హైదరాబాద్‌లో జోన్ అధ్యక్షురాలు విధి గుప్త అధ్యక్షతన డెక్కన్ చాప్టర్ నిర్వహించిన విధిత్స జోన్ కాన్ఫరెన్స్ 2023 లో ప్రతిష్టాత్మకమైన జేసిఐ వారోత్సవాల విన్నర్ అవార్డ్ జెసిఐ ఇందుర్‌కు లభించింది, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 నుండి 15 వరకు వరత్సోవాలు భారతదేశం మొత్తంలో నిర్వహించడం జరుగుతుంది, జోన్ -12లో గత 22 సంవత్సరాలుగా ఇందూర్‌కు లభించింది. ఈ సంవత్సరం కూడా అవార్డ్ లభించడం చాలా ఆనందం కలిగింది అని అధ్యక్షులు నయన్ జిల్కార్ హర్షం వ్యక్తంచేశారు. జోన్ ప్రసిడెంట్ విధి గుప్త ఉత్తమ చాప్టర్ అవార్డ్‌తో పాటు, వివిధ విభాగాలు చెందిన జోన్ డైరెక్టర్లు జయంత్, శ్రీనివాస్, దీపకంత్, గోవింద్, విశ్వేశ్వర్, హేమ గార్లు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. బ్యానర్ ప్రెజెంటేషన్‌లో బెస్ట్ బ్యానర్ అవార్డ్ కూడా లభించింది. ఈ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 33 క్లబ్స్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు. ఇందూర్ నుండి పూర్వ అద్యక్షులు విజయానంద్, లావణ్య, నీపున్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గాం (పి) సొసైటీ పరిధిలోగల తాన కుర్తి గ్రామాల్లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసి స్టెంట్ కలెక్టర్ యాదిరెడ్డి, డిసిఒ సింహాచలంతో కలిసి చైర్మ న్ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యాన్ని తక్కు వ ధరకు దళారులకు విక్రయించి రైతులు నష్టపోవద్దని పేర్కొన్నారు. కచ్చితంగా ప్రభుత్వ మద్దతు ధర వస్తుందని సకాలంలో కూడా డబ్బులు చెల్లిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, సీఈఓ కృష్ణ,



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నాయకులు బుజే ందర్ రెడ్డి, అంగలి రవీందర్ రెడ్డి, సర్పంచ్ లతభూషణ్, సాయిబాబా, గంగారం తదితరులు పాల్గొన్నారు. మోపాల్ మండల కేంద్రంలోఅసిస్టెంట్ కలెక్టర్ యాదిరెడ్డి ఎమ్మార్వో తో కలిసి మోపాల్ సొసైటీ చైర్మన్ ఉమాపతిరావు కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సందర్భంగా చైర్మన్ ఉ మాపతిరావు మాట్లాడుతూ రైతుల లాభార్జననే ఈ కొను గోలు కేంద్రాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో సీఈవో సాయి చంద్ గ్రామ సర్పంచ్ క్యాతం రవి, డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌లో ఎన్నికల కార్యకలాపాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలు ఎన్నికల కార్యకలాపాలకు ఇష్టానుసారంగా వాడుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదిఅలా ఉండగా అధికారులు ఎన్నిసార్లు చెప్పినా అలాగే వాడుకుంటున్నారని అధికారులు సైతం ఆరోపణలు చేస్తున్నారు. కనీసం జిల్లా ఎన్నికల అధికారి చొరవ తీసుకొని ప్రభుత్వ



అధికారిక కార్యాలయాన్ని మూసివేసి, తెరవకుండా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాల యం నుండి ఎన్నికల వేళ రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. . ఇప్పటికైనా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఏకపక్ష నిర్ణయాలు చెల్లవు ?

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా చాతద శ్రీ వైష్ణవ సంఘం ఏకపక్ష నిర్ణయాలు చెల్లవు అని పలువురు సంఘ సభ్యులు అన్నారు. ఆదివారం సంఘం భవనం ఎదుట సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పూర్వ అధ్యక్షుడు గౌరవాధ్యక్షుడు డాక్టర్ డి ఎల్ఎన్ స్వామి హాజరయ్యారు. ఈ సమావేశంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి జనరల్ సెక్రెటరీ, కోశాధికారి, గైర్హాజరయ్యారని తెలిపారు. . గత జనరల్ బాడీ మీటింగ్ లో ఆర్థిక నివేదికను ఆమోదించుకోవాలని చెప్పగా అప్పటినుంచి ఆమోదించుకోలేదని అన్నారు. ప్రతి నెల ఈసీ సమావేశాలు సక్రమంగా నిర్వహించడం లేదని, ఆమోదించిన సమస్యల మీద కార్యక్రమాలు చేయడం లేదని తెలిపారు. సంఘంలో నిలువ ఉన్న డబ్బులు ఖర్చు పెట్టడం తప్ప ఇతరు దగ్గర నుండి గాని డొనేషన్స్ జమ చేయడం లేదని అన్నారు. గత ఎలక్షన్ నుండి అనగా 2021 డిసెంబరు 26 నుండి ఇప్పటివరకు సుమారు 3లక్షలా 50వేలు దుర్వినియోగం జరిగాయని చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఏకపక్ష నిర్ణయాలతో సంఘాన్ని భ్రష్టు పట్టించి సంఘం అభివృద్ధికి కుంటుపరుస్తున్నారని అన్నారు. సంఘం సహాయ కార్యదర్శి టి వేణుగోపాలస్వామి, కార్యవర్గ సభ్యులు తోపునూరు చక్రపాణి, ధర్మపురి రాములు, తిరునగరి వెంకటరమణ, తిరునగరి నరసింహులు ఆలూరి లింబాద్రి, ముఖ్య అతిథిగా గౌరవ అధ్యక్షులు డాక్టర్ డి ఎల్ ఎస్ స్వామి, ముత్తారం నరసింహులు, సిఐ నరసింహులు, మెడికల్ కృష్ణ, బంధువులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మూడు లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలం పరిధిలోని మాధవనగర్ బైపాస్ బ్రిడ్జి వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి దగ్గర మూడు లక్షల రూపాయలు ఉన్నట్లు గుర్తించారు మూడు లక్షల నగదు తీసుకొని వాటిని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్సై మహేష్ తెలిపారు.



నగదును పట్టుకున్న పోలీసులు

మెండోర :మండలంలోని దూదిగం జాతీయ రహదారి 44 పై చెక్ పోస్ట్ వద్ద ఎస్-ఎస్టీమ్ అధికారులు ఆదివారం వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. గంజాయి డ్రగ్స్ అక్రమ మద్యం రవాణా గురించి తనిఖీలు నిర్వహిస్తున్నామని 50 వేలకు మించి డబ్బు తరలిస్తే తగు పత్రాలు వెంట ఉంచుకోవద్దని అన్నారు. లేకుంటే ఆ డబ్బు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ , చెక్ పోస్ట్ డ్యూటీ పోలీసు సిబ్బంది, వాహన తనిఖీ టీమ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెండోర : వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

జక్రాన్‌పల్లి:మండలంలోని మునిపల్లి జాతీయ రహదారి వద్ద ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

ఎమ్‌పిఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణానికి చెందిన ఆశ కార్యకర్త బాలహంస కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మేడపాటి ప్రకాష్ రెడ్డి ఆదివారం కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొలిపాక బాలరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశా

- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ది జరిగింది
- బీఆర్ఎస్ సైనికులు ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అడగాలి
- కాంగ్రెస్ రైతు, ప్రజా వ్యతిరేక పార్టీ
- కాంగ్రెస్,బీజేపీలను నమ్మితే అరిగోసే
- కార్యకర్తల సమావేశంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం చౌట్ పల్లి గ్రామంలోని గురడి రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భాస్కర్ యాదవ్, కోటపాటి నర్సింహ నాయుడు,రాజారాం యాదవ్, మండల నాయకులు ,ప్రజాప్రతినిధుల, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్దినీ పలువురు వక్తలు కార్యకర్తలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతీ బిఆర్ఎస్ సైనికుడు కంకణబద్దులై పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ సహకారంతో మండలంలో వందల కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. అభివృద్దే కాదు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ది జరిగిందన్నారు. ఆసరా పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, కేసిఆర్ కిట్ లాంటి పథకాలతో నేరుగా 90 శాతం పైగా ప్రజలకు లబ్ది చేకూరిందని అన్నారు. బీఆర్ఎస్ సైనికులు ప్రతి గడపకు వెళ్లి ఓట్లు అడగాలనీ, కష్టపడితే లబ్దిదారుల అన్ని ఓట్లు కారు గుర్తుకే పడతాయని మంత్రి వేముల కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కమ్మర్ పల్లి మండలంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు 21వేల మంది ఉన్నారన్నారు. ఈ మండలంలో యావరేజ్‌గా పోలయ్యే ఓట్లు 23 వేలు ఉంటాయని, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రతి లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేయాలని చెప్పారు. ఒక్కో కార్యకర్త 10 ఓట్లు వేయించాలని సూచించారు. మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుక వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

మండలంలోని జగావత్ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, గైడిగుట్ట తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్యా తిరుపతితో పాటు వారి అనుచరులు, మానాలా, ఉప్లూర్, అమీర్ నగర్, చౌట్ పల్లి, బషీరాబాద్ గ్రామాల నుండి కాంగ్రెస్, బీజేపీ, పలు యువజన సంఘాల నాయకులు, యువకులు సుమారు 200 మంది మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

అతిథుల కోసం ఏర్పాట్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల సమయం కావడంతో ఎన్నికల అధికారులు బస చేయుటకు, ఆర్అండ్‌బి అతిథి గృహాన్ని శుభ్రం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అధికారులకు విధి నిర్వహణ వేళ వేచి ఉండేందుకు అతిథి గృహాన్ని క్లీనింగ్‌లో ఉన్నారు. దీంతోపాటు కార్యాలయంలో అతిథి గృహంలో ఏసీలు, ఫ్యాన్లు, లైట్లు పనిచేసే విధంగా రిపేర్లు చేయిస్తున్నారు.



అతిథి గృహాన్ని శుభ్రం చేస్తున్న కార్మికులు

సుధాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలి

సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ పార్టీ

నవ తెలంగాణ ఆర్మూర్

కామ్రేడ్ సుధాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఉత్తర తెలంగాణ కార్యదర్శి ఎస్ సుధాకర్ అనంతరం అసెంబ్లీ నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఆర్మూర్ మండలం పార్టీ ఇన్‌ఛార్జులుగా బొట్ల రాజు, టి శ్రీనివాస్, నందిపేట్ మండల ఇన్‌ఛార్జులుగా మహమూద్, దళిత్ అరుణ, మాక్లూర్ మండల ఇన్‌ఛార్జులుగా సృజన్, గంగారం, జ్యోతి పెద్దులు, ఆలూరు మండల ఇన్‌ఛార్జులుగా భాను కుమార్, పోశవ్వలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

తాత ఫించన్ వస్తుందా..

- ప్రచారంలో నాయకుల పలకరింపులు

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వృద్ధులు, మహిళల వద్దకు చేరి వారి యోగ క్షేమము తెలుసుకుంటూ తాత పింఛన్ వస్తున్నదా లేదా అంటూ ఆప్యాయతతో మాట్లాడుతున్నారు. ఆదివారం సాలూర, మందర్న, ఊట్ పల్లి, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు రెండవ రోజు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సంధర్భంగ నాయకులు ఇంటింటికి వెళ్లి వారి క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ వారికి అందిన సంక్షేమ పథకాలను ఎవరిచ్చారో వివరిస్తున్నారు. ఈ ఎలక్షన్లలో కూడా ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌ను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని చెబుతూ ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రచారంలో నాయకులు బుద్దె రాజేశ్వర్, సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్, చందూర్ సాయరెడ్డి, మౌలానా, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, దర్జి గోపి, గాండ్ల రాజేశ్వర్, వెంకట్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుని పలకరిస్తున్న సొసైటీ చైర్మన్ జనార్ధన్

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ - మాక్లూర్/రెంజల్

మండలంలోని బోర్గం, మాక్లూర్, మాదాపూర్, పలు గ్రామాల్లో మహాలక్ష్మి బోనాల పండుగను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కులానికి ఒక్క బోనం తీసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. పంటను దిగుబడి బాగా రావాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు. కార్యక్రమంలో సర్పంచు అశోక్ కుమార్, ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, కే. లక్ష్మి నారాయణ, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



మాక్లూర్ : బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

రెంజల్:మండలంలోని బాగేపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆదివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ప్రతి ఏటా పంటలు చేతికి వచ్చిన తర్వాత గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ దేవతలకు పండుగ జరుపుకుంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల సాయిలు, నాయకులు సాయిబాబా గౌడ్, సురేందర్ గౌడ్, సుభాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, చింటూ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



రెంజల్ : బోనాలతో వస్తున్న బాగేపల్లి గ్రామస్తులు

ఇందూరు తిరుమలను సందర్శించిన బాజిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని నర్సింగ్ పల్లిలోగల ఇందూరు తిరుమల క్షేత్రాన్ని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరూ పాడిపంటలతో అభివృద్ధి చెందాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు. మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేయటం అభినందనీయమని అన్నారు. మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని వైద్యులందరికీ ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేస్తూ వారికి అక్కడ పండించిన దినుసులతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం గొప్పదనం గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి నరాల సుధాకర్, రవి, సర్పంచ్ సాయిరెడ్డి, రమేష్, ఎంపీపీ లతా కన్నీరం, జడ్పిటిసి కమలా నరేష్, సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, వైద్యులు ఐఎంఏ అధ్యక్షులు నీలం రామచందర్, జీవన్ రావు, జలగం తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

c m y k

మ్యానిఫెస్టోలో
ఉద్యోగ కార్మికుల డిమాండ్లను చేర్చాలి

- సిఐటియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల్లో పోటీచేసే రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో ఉద్యోగ కార్మికుల డిమాండ్లను చేర్చాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులు, కార్మికుల డిమాండ్లు చేర్చాలన్నారు. ఉద్యోగులు, కార్మికుల గురించి వారి డిమాండ్ల పరిష్కారం కోసం ఏం చేస్తారనే అంశాలపై మ్యానిఫెస్టోలో పేర్కొనక పోవడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని బీఆర్ఎస్ ఓటమి భయంతోనే మోసపూరిత హామీలు ఇస్తున్నట్లు కనబడుతుందన్నారు. గత ఎన్నికల్లో దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ స్కీం, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ వాగ్దానాలన్నీ అటకెక్కాయని తెలిపారు. 34 రోజులు సమ్మె చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను డిమాండ్లను పరిష్కరించలేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం కార్మికులు, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు లక్షలాదిమంది వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం కావాలని పోరాడుతున్నారని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు బీడీ, హమాలి, బిల్డింగ్ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా అనేక డిమాండ్ల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. దేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారీ కార్పొరేట్ యాజమాన్యాలకు బానిసలుగా మార్చే కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం బీఆర్ఎస్‌ను బిజెపిని ఓడించేందుకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో కార్మిక వర్గం గురించి ప్రస్తావన చేయని పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శులు జంగం గంగాధర్, నన్నేసాబ్, అంగన్వాడి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ పంచాయితీ జిల్లా అధ్యక్షులు రాజేష్, గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు సాగర్, మధ్యాహ్నం భోజనం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి గ్రామపంచాయతీ జిల్లా నాయకులు పసియోద్దీన్, పెద్దలాలు సాయిలు కొండ గంగాధర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నూర్జహాన్

నోటుకు.. ఓటును ..అమ్ముకోవద్దు

- గాంధేయవాది ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్



రంగులు మార్చే ఊసరవెల్లులకు, ప్రజల సమస్యలను పట్టించుకోని నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని, నోటుకు.. ఓటును అమ్ముకో వద్దని పట్టణానికి చెందిన గాంధీయ వాది అబ్దుల్ హుస్సేన్ తన ఆటో వెనక బ్యానర్ పెట్టి ప్రచారం చేయడం అందరిని ఆలోచింప చేస్తుంది. అవినీతి పరులు చట్ట సభలలో అడుగు పెడితే వారి తీరుతో మనం తల వంచుకోవలసిన పరిస్థితి ఎదురవుతుందని, ఇటువంటి నాయకులతో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థక మౌతోందని, అభివృద్ధి కుంట పడుతుందని ,సమాజానికి ఉపయోగపడే వారిని ఎన్నుకోవాలని ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్‌లో యువజన సంఘాల సభ్యుల చేరిక

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పాలెం, దొన్‌పాల్ గ్రామాలకు చెందిన పలు యువజన సంఘాల సభ్యులు సునీల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలెం గ్రామానికి చెందిన మైనార్టీ యువకులు, శ్రీకృష్ణ యూత్ సభ్యులు, దొన్‌పాల్ రాంనగర్ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పాటుపడతామనియువజన సంఘాల సభ్యులు అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే యువతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. వారికి పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు,మైనార్టీ నాయకుడు ఇంతియాజ్, రవి, మహేష్ పాల్గొన్నారు.

భార్యను హత్యచేసిన భర్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌నగరంలోని నాలుగో పోలీస్‌స్టేషన్ పరిధిలోగల సూర్యనగర్‌లో దారుణం చోటుచేసుకుంది. భార్యను హత్యచేసిన భర్త పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈఘటన ఆదివారం వెలుగుచూసింది. బోధన్ పట్టణానికి చెందిన ప్రీతి, ప్రవీణ్‌లు ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి నాలుగేళ్ల చిన్నారి ఉంది. శనివారం రాత్రి ఏం జరిగిందో తెలియదు. నిజామాబాద్‌లోని సూర్యనగర్‌లో వారు నివాసముంటు అద్దె ఇంట్లో ప్రీతిని భర్త ప్రవీణ్ గొంతు నులిమి హత్య చేశాడు. నేరుగా తన కూతుర్ని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. హత్యకు గల కారణాలు తెలియలేదు. ఘటనా స్థలానికి నిజామాబాద్ ఏసీపి కిరణ్ కుమార్, నగర సిఐ నరహరి నాలుగో పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంజీవ్ పోలీస్ క్లూస్ టీం విచారణ చేశారు. అసలు ఎందుకు చంపాడు అనేది విచారణ తర్వాత వివరాలను వెల్లడిస్తామని పోలీసులు చెబుతున్నారు.

7.750 కిలోల గంజాయి పట్టివేత

- సుమారు లక్షా 93,750 రూపాయలు
- వివరాలు వెల్లడించిన రైల్వే పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో విశాఖపట్నం - నాందేడ్ వెళ్తున్న ట్రైన్‌ను రైల్వే పోలీసులతోపాటు ఆర్పీఎఫ్ సిబ్బంది ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 7.750 కిలోల గంజాయి పట్టుకున్నట్లు, సుమారు గంజాయి విలువ ఒక్క లక్ష 93,750 రూపాయలు ఉంటుందని రైల్వే పోలీసులు ఆర్పిఎఫ్ పోలీసులు వివరాలను వెల్లడించారు. రైల్వే పోలీసులు ఆర్పిఎఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ రైల్వే ఎస్ఐ, సిబ్బంది, ఆర్‌పిఎఫ్ సీఐ, సిబ్బంది విశాఖపట్నం - నాందేడ్ ట్రైన్‌లో చెకింగ్ చేస్తుండగా జనరల్ కోచ్ నందు ఒక బ్యాగ్ అనుమానాస్పదంగా కనపడింది. అందులో తనికీ చేయగా సుమారు 7.750 కిలోల గంజాయి దొరికిందని తెలిపారు. దానిని నిజామాబాద్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్‌కు అప్పగించారు.


పట్టుకున్న గంజాయితో పోలీసులు

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పారంభం

నవతెలంగాణ వర్ని

మోస్రా మండలంలో ఆదివారం పార్టీ కార్యాలయంను స్పీకర్ పెద్ద కుమారులు పోచారం రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కష్టం ఎప్పుడు పార్టీకి మేలు చేస్తుందని, కార్యకర్తలే పార్టీకి మూల స్తంబాలు అని అన్నారు. మరో సారి మన నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని గెలుపుంచుకోవాలని కోరారు. కేసీఆర్ సభను విజయవంతం చేయడానికి ప్రజలను తీసుకరావాలని తెలిపారు. ఆయనతో ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు, అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, కో అప్సెన్ పేరోజ్, సుమలత రాంరెడ్డి తదితరులు ఉన్నారు.


పార్టీ కార్యాలయం ప్రారంభించిన రవీందర్‌రెడ్డి

బోధన్ బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే అనుచరుడిగా ఉన్న సాకేత్ వర్మ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ బీఆర్ఎస్ నుంచి రోజుకో నాయకుడు, ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు పార్టీ వీడుతున్నారు. బోధన్ పట్టణంలోని 18వ వార్డుకు చెందిన అల్లూరి సాకేత్ వర్మ గత పదేళ్లుగా బీఆర్ఎస్ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కాగా ఆదివారం మున్సిపల్ చైర్మన్ తూము పద్మాశరత్ రెడ్డి భర్త కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు తూము శరత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సాకేత్ బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమేర్‌కు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్‌లో పనిచేస్తూ ఎమ్మెల్యే, కౌన్సిలర్ ఎన్నికల్లో తన వంతుగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచేందుకు కృషి చేశారు.

స్నేహితుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఒకరికి ఒకరు పలకరించుకునే సమయం లేక యోగా క్షేమాలు కూడా అడగలేని ఈ రోజుల్లో స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేశారు. పక్షవాతంతో నడువలేని పరిస్థితిలో ఉన్న స్నేహితుడు, కుల బాంధవులు కచ్చకాయల శ్రీనివాస్ తన వంతుగా 10 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదివారం ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలోని బాధితుని ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం ఆరోగ్యం, కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి కచ్చకాయల అశ్విని, కచ్చకాయల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే రోజుల్లో బాల్‌చందర్ అందరితోను కలిసి మెలిసి ఉండేవాడని అన్నారు. బాల్ చందర్ కు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.


ఆర్థికసహాయం అందజేస్తున్న స్నేహితులు

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

- మండల దళిత నాయకులు


మాట్లాడుతున్న దళిత నాయకులు

నవతెలంగాణ-రెంజల్

బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమేర్‌పై బోధన్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండల దళిత నాయకులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బోధన్ మున్సిపల్ చైర్మన్‌గా పదవి కట్టబెట్టారన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయికి రావడం శోచనీయమన్నారు. బోధన్ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రెడెకరాల భూమి, 50 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. సమావేశంలో దళిత నాయకులు బాలాజీ, మల్ల సాయిలు, రాందాస్, పిల్లల ప్రవీణ్, మహేందర్, నడిపి గంగాధర్, ఆనంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజన్న ఎక్స్ రోడ్డు వద్ద సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చేతల, చేనేతల ప్రభుత్వం మాది

- పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో
- ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఇది చేతల, చేనేతల ప్రభుత్వం అని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండల పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ .. పద్మశాలీ సోదరులకు జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారికేకష్టమొచ్చినా నా కష్టమనుకుంటానని తెలిపారు. చేనేతల బతుకు చిత్రం మార్చడం కోసమే బతుకమ్మ చీరెల పథకం. తెలంగాణ రాష్ట్రం రాక ముందు చేనేత అన్నల పరిస్థితి ఎట్లుంది?.నేడెట్లుంది,?. నాడు 'ఉరి' సిల్ల. మంత్రి కేటీఆర్ వచ్చాక నేడు 'సిరి'సిల్ల అయిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పద్మశాలీ సోదరుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. మీ కడుపులో తలపెట్టి అడుగుతున్న నన్ను మళ్లీ దీవించండి అని జీవన్ రెడ్డి అర్థించారు. దాదాపు 50 గ్రామాలకు చెందిన పద్మశాలి సంఘాలకు నిధులు మంజూరు చేశానని చెప్పినప్పుడు పద్మ శాలీలంతా కరతాళ ధ్వనులు చేశారు. పట్టణంలో పద్మశాలి ఫంక్షన్ హాల్ కు దాదాపు 10 కోట్ల రూపాయల విలువ గల ఎకరన్నర భూమి ఇవ్వడంతోపాటు ఒక కోటి రూపాయల నిధులు ఇచ్చానన్నారు. నందిపేట్ మండల ఫంక్షన్ హాల్ కు రెండు ఎకరాల స్థలం కేటాయించి ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేశానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, సతీమణి రజిత రెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పోతు నరసయ్య, దాసరి సునీల్, అశోక్ రాము, అంబల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న పద్మశాలి నాయకులు

మాలమహానాడు అధ్యక్షునికి సన్మానం



మోహన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

మాల మహానాడు జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన సీ.హెచ్ మోహన్ రావుకు ఆదివారం ఏఎంసీ కార్యాలయంలో బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సీ.హెచ్.మోహన్ రావు మాట్లాడుతూ.. బోధన్ డివిజన్‌లో కొందరు వ్యక్తులు మాల మానాడు అధ్యక్షులు, కార్యదర్శులు అని చెప్పుకుంటూ తిరుగుతున్నారని అన్నారు. కానీ ప్రస్తుతం జిల్లా నుంచి మండల కమిటీలవరకు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య నాయకత్వంలో రిజిస్టర్‌తో కూడిన సంఘంగా గుర్తించబడ్డాయని తెలిపారు .మిగిలిన సంఘాలు ఏవి కూడా రాష్ట్ర సంఘంతో సంబంధం లేదన్నారు. ఎవరైనా మాల మహానాడు సంఘం నాయకులమని చెబితే వారిపై తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, మాల మహానాడు బోధన్ డివిజన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి దేవేందర్ మచ్కురి, ఉపాధ్యక్షులు కారం స్వామి, నీరడి ఈశ్వర్, పోతంగాల్ అధ్యక్షులు రాహుల్, ఎడపపల్లి అధ్యక్షులు సాయిలు, గులాబ్, సాయిలు, సాలెన్ సంజీవ్ , మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యులు



సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వార్డు సభ్యులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని మెండోరా గ్రామానికి చెందిన వార్డు సభ్యులు లింబాద్రి, రాజేశ్వర్ షఫీ, శ్రీనివాస్ రెడ్డి, మహెమత్ మీనా, పుష్ప, రాజమణి మరో 50 మంది, గంగరాయికి చెందిన దేవేందర్, గోపాల్, భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు వెంకమ్మతో పాటు 50 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ధృడ నిశ్చయంతో ఉన్నారని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ రెడ్డిని గెలిపించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సునీల్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, కుంట రమేష్ పల్లె శేఖర్ తదితరులు ఉన్నారు

షకీల్ ఆమేర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



నవతెలంగాణ-ఎడపల్లి

త్వరలో జరగబోనున్న బోధన్ నియోజకవర్గంలో మహమ్మద్ షకీల్ అమేర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎడపల్లి మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మంగల్‌పహాడ్, ఎడపల్లి, కుర్నాపల్లి, తానాకలాన్ గ్రామాలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జి అబ్దుల్ వసేజ్ సైతం రెండు గ్రామాల్లో పాల్గొని ప్రజలకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న సంక్షేమ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మంగల్‌పహాడ్ సర్పంచ్ బట్టు హనుమాన్లు, ఎంపీటీసీ సభ్యురాలు వనజ నాగరాజు, మంగల్ పహాడ్ ఎంపీటీసీ నాగరాజు, మండల పార్టీ సంయుక్త కార్యదర్శి మాణిక్యాల సురేష్ గౌడ్, గ్రామ కమిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హసేన్, ఎడపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, జైతాపూర్ సహకర సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలతో ప్రజల్లోకి వెళ్ళండి

- నెలరోజులు నా కోసం పనిచేయండి
- 5 ఏళ్లు సేవ చేస్తా
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-భీంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలతో ప్రజల్లోకి వెళ్లి సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను వివరించాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింబాద్రి గుట్టపై పార్టీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఉద్యమ సమయం నుండి బీఆర్ఎస్‌కు అడ్డాగా ఉన్న భీంగల్ మండలాన్ని సీఎం కేసీఆర్ చొరవతో 100 కోట్లతో అభివద్ధి చేశానని తెలిపారు. వేముగంటి ప్రాజెక్టుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకువచ్చి సాగునీటి గోస తీర్చామని అలాగే 21 ప్యాకేజీ ద్వారా మండలంలోని 20 గ్రామాలకు సాగునీరందించామన్నారు. అలాగే సీఎం కేసీఆర్ కవితమ్మ సహకారంతో భీంగల్ రూపురేఖలే మార్చామన్నారు. వంద పడకల ఆసుపత్రి డబుల్ బెడ్ రూమ్ లో 100 కోట్లతో బీటీ రోడ్లు సెంట్రల్ లైటింగ్ రాతంచెరువు సుందరీకరణ లాంటి అబివృద్ధి పనులను చేసి చూపించామన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ లేనిపోని పథకాలను తీసుకువస్తుందని మండిపడ్డారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులకు రెండు గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని పైగా తెలంగాణ ప్రాంత రైతులకు మూడు గంటల కరెంటు చాలని వ్యాఖ్యలు చేసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి రైతులపై ఉన్న కపట ప్రేమ అర్థమౌతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఉన్నా రైతులకు కష్టాలు తప్పవని అన్నారు . మతం రంగు పూసుకొని ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తున్న బిజెపిని ఎవరు నమ్మేస్థితిలో లేరని మంత్రి తెలిపారు. నెల రోజులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ఆ తర్వాత ఐదు సంవత్సరాలు కార్యకర్తల కోసం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కనుక బీఆర్ఎస్ సైనికులు మండలంలో చేసిన అభివృద్ధి పనులతో ప్రతీ గడపకు వెళ్లి ఓటు కారు గుర్తుకు ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు టిఆర్ఎస్ కార్యకర్తలు బైక్ ర్యాలీతో మంత్రికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, జడ్పిటిసి చౌటుపల్లి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, పార్టీ మండల పట్టణ అధ్యక్షులు నర్సయ్య లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

సీఐటీయూ నాయకులకు సన్మానం



సన్మానిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

నవతెలంగాణ-వర్ని

వర్ని సెక్టార్ అంగన్ వాడి ఉద్యోగులు ఆదివారం యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు రమేష్ బాబును, సీఐటీయూ నాయకులు నన్నేసాబ్‌ను శాలువాలతో సత్కరించి సన్మానించారు. అంగన్ వాడీ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం అండగా నిలబడి ఉద్యమాలు నడిపిన కార్మిక, ప్రజా నాయకులను గౌరవించుకోవడం చాలా సంతోషంగా ఉందని యూనియన్ నాయకులు మంగాదేవి, అనంతలక్ష్మి అన్నారు. కార్మిక, ప్రజా ఉద్యమాలే తమ ఊపిరి అని, ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించడంలో రాజీపడే ప్రసక్తే లేదని నాయకులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలపై బాల్కొండ మండల కేంద్రంలో 8,14,15 వ బూత్‌లలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ 2500, రూ 500 కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద 2 లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు రూ 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి స్థలంలో పాటు ఐదు లక్షలు ఇస్తామని వివరించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వడ్ల రాజేశ్వర్, కృష్ణంరాజు, దొంపాల్ సాయన్న, లోచారం వినేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో నిర్వహిస్తున్న దృశ్యం

మాలల పేరుచెప్పి రాజకీయాలు చేయొద్దు

- బోధన్ మాజీ మున్సిపల్ చైర్మన్‌పై మాలల ఫైర్
- ఎమ్మెల్యే షకీల్ పెట్టిన బిక్ష మున్సిపల్ చైర్మన్ పదవి

నవతెలంగాణ-బోధన్ టౌన్

మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లమయ్య మాలల పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు అని మాల మహానాడు పట్టణ అధ్యక్షులు రేఖం దాసు హెచ్చరించారు. ఆదివారం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్‌లో మాలమహానాడు పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ పదవి బోధన్ ఎమ్మెల్యే షకీల్ పెట్టిన భిక్ష అని అన్నారు. జనరల్ సీటును కూడా ఒక దళితుడైన నీకు ఇస్తే నీ కుటుంబానికి తప్ప ఎవరికీ ఏమీ చేయలేదని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం మాట్లాడుతూ...ఆస్తులు పెంచుకున్నావే తప్ప మాలలకు ఏమి చెయ్యలేదని అన్నారు. ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ అంబేద్కర్ భవనానికి ఎకరం భూమిని, భవన నిర్మాణం కోసం 50లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఇంకోసారి ఎమ్మెల్యే షకీల్‌పైన ఏదైనా మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. సమావేశంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు మొగులయ్య ,హరిజన సుదార్ సమితి అధ్యక్షులు పెర్క స్వామి, మాలమహానాడు పట్టణ కోశాధికారి కారం స్వామీ, పెర్క యాదగిరి, మల్లెపువ్వులు సాయిలు, తలారి స్వామి,కాపర్ల స్వామి,తలారి బాలు-కష్ణ, కైత రాజేంద్రప్రసాద్, నారాయణ, ఆరుట్ల శంకర్, డాంగే సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆచితూచీ..

కాంగ్రెస్ టికెట్ వరించేది ఎవరినో..?

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ టికెట్‌ల కేటాయింపులో ఆచితూచీ వ్యవహరిస్తుంది. సర్వే ఫలితాలతో పాటు బరిలో ఉన్న వారిని సముదాయిస్తూ.. ఒకరికి టికెట్ కేటాయిస్తూ వస్తుంది. జుక్కల్ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో ముగ్గురు నిలిచారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడుగు గంగాధర్, తోట లక్ష్మి కాంతారావు టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. హైకమాండ్ టికెట్ ఎవరికి ఇచ్చినా ఆ ముగ్గురు నాయకులు కలిసికట్టుగా ఐక్యమత్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పట్టు బిగిస్తే జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ దీటుగా బరిలో నిలిచే అవకాశ ఉందని టాక్.

అయితే టికెట్ లక్ష్మికాంతరావుకు టికెట్ ఖరారు అయినట్టు స్థానికగా ప్రచారం జరుగుతున్నా.. సీనియర్ అయిన గంగారాంను సైతం పరిగణలోకి తీసుకుటున్నట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ జుక్కల్ టికెట్ ముగ్గురు నాయకుల మధ్య ఎలాంటి భేదాలు రాకుండా ఏకత్వంగా ఆ ముగ్గురిని సముదాయించి ఒకరికి టికెట్ డిక్లేర్ చేసేందుకు ప్రయత్నిస్తుంది. ముగ్గురు కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేం దుకు కృషి చేయాలని సూచిస్తున్నట్టు టాక్. మరో జాబిత విడుదలయ్యే వరకు టికెట్ ఎవరికి వరిస్తుందే తెలిసే అవకాశం లేదు.

కేసీఆర్ బీమా..

ప్రతి ఇంటికి దీమా

- ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి

జాజాల సురేందర్



ప్రచారంలో పాల్గొన్న జాజాల సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి

కెసిఆర్ ప్రవేశపెట్టిన బీమా, ప్రతి ఇంటికి దీమా బీఆర్ఎస్ ఎల్లారెడ్డి అభ్యర్థి జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ కోసం పని చేయాలని సూచించారు. భారతదేశానికి కేసీఆర్ దిక్సూచిగా మారారని, ప్రధానమంత్రి, ఏ ముఖ్యమంత్రి అమలు చేయలేని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలవుతున్నాయని, దేశంలో తెలంగాణ నెంబర్వన్‌గా ఉందన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఫెయిల్ అయ్యాయని, 24 గంటల విద్యుత్ అందించే ప్రభుత్వం కావాలా, ఐదు గంటల కరెంట్ అందించే కాంగ్రెస్ కావాలా ప్రజలు తీర్చాలని అన్నారు. ఐదు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు కరోనా ఇబ్బందులతో సమయం ఇవ్వలేకపోయానని, కొంత అభివృద్ధిలో వెనుకబడ్డ మాట వాస్తవమని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని సూచించారు. మండల జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామారెడ్డి ఎంపీటీసీ దంపతులు భాగ్యలక్ష్మి శ్యామ్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన యువకులు, గ్రామస్తులు సురేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, ఎంపీపీ దశరథ్ రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, దండ బోయిన సంజీవ్, కాసర్ల రాజేందర్, సత్యం రావు, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి సతీష్ యాదవ్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని కాసులబాద్ గ్రామంలో ఆదివారం నాడు జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే ఆధ్వర్యంలో అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీ లోకి ఆయన తన అనుచరులతో కలిసి పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే షిండే పార్టీ ఖండువవేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సతీష్ యాదవ్ పార్టీ నుండి దూరం అయ్యి నాలుగు సంవత్సరాల తర్వాత మళ్ళీ సొంత గూటికి చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతే కాకుండా ఇతర పార్టీల వాళ్ళు తనకు తమ పార్టీలోకి రావాలని కోరినా వెళ్లలేదని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఎమ్మెల్యే హన్మంత్ షిండే కృషితో ప్రతి గ్రామానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలను తెచ్చే ప్రజలకు అదుకుంటున్నారని దింతో మళ్ళీ అధికార పార్టీలోకి చేరాలని అనుచరులతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ శోభ నాగభూషణం, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేకరీ పెంటయ్య, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ హనుమా గౌడ్, కో ఆప్షన్ నెంబర్ జాఫర్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



మ్యానిఫెస్టోలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సంక్షేమ పథకాల అమల్లో దేశానికి తెలంగాణ రాష్ట్ర ఆదర్శంగా నిలుస్తుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో అదేవిధంగా పట్టణ కేంద్రంలో ని 9 వార్డులో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం బిఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్టు, కళ్యాణ్ లక్ష్మి వంటి పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ప్రజలు బి ఆర్ ఎస్ కు పట్టం కట్టాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సతీష్, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిల్,జడ్పీటీసీ ఉష గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నునుగొండ శ్రీను, గాదె తిరుపతి, అశోక్ రెడ్డి, ఎడ్ల కిషన్,అరవింద్ గౌడ్, గంగా రెడ్డి, గంట సాయిలు, సూతర్ సాయిలు, బొగ్గుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-డొంకేశ్వర్



ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

ఇంటింటికి ప్రచారంలో భాగంగా అన్నారం సిరిపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. సిర్పూరు సర్పంచ్ లత గణేష్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు జీవన్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయని, జీవన్ రెడ్డిని మూడోసారి గెలిపిస్తారని ఆయన పై ప్రజలలో నమ్మకం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసిలు సొసైటీ చైర్మన్ భారత రెడ్డి, సినియర్ కుంట రాము లు, నక్కల భూమేష్, బంగారు సాయరెడ్డి దిలీప్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గత హామీలు నెరవేర్చలే

- మోసపూరిత హామీలను నమ్మొద్దు : కాంగ్రెస్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

ముఖ్యమంత్రి ప్రచారం చేస్తున్న హామీలన్నీ మోసపూరిత మైనవని, ఎవరూ నమ్మొద్దని, గతంలో నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. జుక్కల్ మండల వర్కింగ్ ప్రెసిటెండ్ వినోద్, జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడారు. 2018 నవంబర్ 30వ తేదీనా జుక్కల్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా నాగమడుగు పూర్తి చేసి కౌలాస్ నాళా ప్రాజెక్టు నింపుతానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు విస్మరించారని అన్నారు.

బిజ్జల్ వాడి మత్తడి నిర్మాణం పెండింగ్ లో ఉంది, సోయా విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్ జాడ లేదని, పత్తి కొనుగోలు కేంద్రంతో పాటు విత్త నాభివృద్ధి ప్లాంట్ మంజూరు చేస్తానన్న హామీలు ఇచ్చి మోసం చేశారని అన్నారు. ఇక బీఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆరోపించారు. కార్యక్రమంలో లక్ష్మన్ పటేల్, ఖండేరావ్ , తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం ఎన్నికల ప్రచార ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు జుక్కల్ చౌరస్తాలో నిర్వహించే సభకు హాజరవుతున్న సందర్భంగా మద్నూర్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు బన్సీ పటేల్ మేనూర్ గ్రామంలో ఆదివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై గోవింద్, మండల యూత్ అధ్యక్షులు సుధాకర్ పటేల్, మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు గఫర్, పెద్ద తాడూరు ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులు మారుతి పెద్ద ఎక్లారా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల పోషణపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రతినిధి రాజేశ్వర్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాడి పశువుల పోషణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధి రాజేశ్వర్ మాట్లాడుతూ నాణ్యమైన పాల దిగుబడి, పాలలో వెన్న శాతం పెరిగే విధానం పై అవగాహన కల్పించారు. అలాగే హెడ్జ్ లోసర్ గడ్డిలో లభించే పోషక విలువలు అధికంగా ఉంటాయని లూసర్ గడ్డిని పశువులకు మేతగా ఎంచుకోవాలని, నాణ్యమైన పశు గ్రాసం నేపియర్, సూపర్ నేపియర్, హెడ్జ్ లుసర్, ఆజోళ్ళ లాంటి గడ్డి విత్తనాలను ఎంచుకొని పశువులకు పెట్టే మేతలో ఎండు గడ్డి, పచ్చి గడ్డి పెట్టాలని సూచించారు. వ్యవసాయంతో పాటు పాడిపశు సంపద పెంచుకునే విధానంలో విత్తనాలు సబ్సిడీలు అందిస్తూ, సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఫెసిలిటేటర్ భూపతి, భరద్వాజ్, పాడి రైతులు పాల్గొన్నారు.

ఈసారి బాల్కొండ బాద్‌షా ఎవరో?

- సోషలిస్టు పార్టీనుంచి తొలి ఎమ్మెల్యేగా అనంత్‌రెడ్డి
- ఇప్పటికీ 16సార్లు ఎన్నికలు
- పదిసార్లు కాంగ్రెస్‌పార్టీకి పట్టం
- తెలంగాణ ఏర్పడ్డాక తొలి ఎమ్మెల్యేగా ప్రశాంత్‌రెడ్డి
- మహిళా ఓటర్లే కీలకం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఐదు నియోజవర్గాల్లో బాల్కొండ నియోజక వర్గం ఒకటి. ఈ నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. నియోజక వర్గంలో బాల్కొండ, వేల్పూర్, ముప్కాల్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, భీంగల్, ఏర్గట్ల, మెండోరా ఎనిమిది మండలాలతో పాటు రాజన్న సిరిసిల్లా జిల్లా మానాల గ్రామం, దాని పరిధిలోని తండా పంచాయతీలు ఉన్నాయి. నియోజక వర్గంలో మొత్తంగా 2లక్షల 16వేల 69మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 99వేల 933మంది పురుషులు, లక్ష 16వేల 134మంది మహిళలు, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి బాల్కొండ నియోజక వర్గం కొనసాగు తుంది. బాల్కొండ నియోజక వర్గంలో ఒక ఉప ఎన్నికతో కలిపి 16సార్లు ఎన్నికలు జరిగాయి. సోషలిస్టు పార్టీ రెండు సార్లు, పదిసార్లు కాంగ్రెస్ పార్టీ, రెండు సార్లు తెలుగు దేశం పార్టీ, ఒక సారి ప్రజా రాజ్యం పార్టీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ విజయం సాధించాయి.



బాల్కొండ శాసన సభ నియోజక వర్గానికి తొలిసారిగా 1952లో ఎన్నికలు జరిగాయి. తొలి ఎమ్మెల్యేగా సోషలిస్టు పార్టీ నుండి కే.అనంత్ రెడ్డి ఎన్నికయ్యారు. 1952 నుండి 1957 వరకు ఆయన కొనసాగారు. 1957 నుండి 1962 వరకు సోషలిస్టు పార్టీ నుండే రంగా రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగారు. గడ్డం రాజారామ్ కాంగ్రెస్ పార్టీ నుండి 1962 నుండి 1967 వరకు, 1967 నుండి 1972 వరకు, 1972 నుండి 1978 వరకు, 1978 నుండి 1981 వరకు నాలుగు సార్లు కొనసాగా రు. 1981లో జరిగిన ఉప ఎన్ని ఓకల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన గడ్డం సుశీలబాయి విజయం సాధిం ఓచి 1981 నుండి 1983 వరకు కొనసాగా రు.1983 నుండి1985 వరకు, 1985 నుండి 1989 వరకు గడ్డం మధు సూదన్ రెడ్డి తెలుగు దేశం పార్టీ నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 1989 నుండి 1994 వరకు, 1994 నుండి 1999 వరకు, 1999 నుండి 2004 వరకు, 2004 నుండి 2009 వరకు కాంగ్రేస్ పార్టీ నుండి కేతిరెడ్డి సురేష్ రెడ్డి నాలుగు పర్యాయాలు ఎమ్మేల్యేగా కొనసాగారు. 2009లో ఈరవత్రి అనిల్ ప్రజా రాజ్యం పార్టీ నుండి గెలుపొందారు. సంవత్సరం తరువాత ప్రజా రాజ్యం పార్టీ కాంగ్రేస్ పార్టీలో విలీనం కావడంతో 2014 వరకు కాంగ్రేస్ ఎమ్మేల్యేగా కొనసాగారు. 2014లో ఏర్పాడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ విజయం సాధించింది. 2014 నుండి 2018 వరకు, 2018 నుండి 2023 వరకు వేముల ప్రశాంత్‌రెడ్డి ఎమ్మేల్యేగా కొనసాగుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత...

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్తి వేముల ప్రశాంత్ రెడ్డి విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి గెలిచారు. దీంతో ప్రశాంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసిఆర్ క్యాబినేట్‌లో రోడ్లు భవనాల, గృహా నిర్మాణ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు.ఎ

కామెంట్లు చేసినా.. పోస్టింగ్ పెట్టినా అంతే

- వైరల్ చేసినవారు, గ్రూప్ అడ్మిన్లపైనా క్రిమినల్ కేసులే
- సోషల్ మీడియాపై ఎలక్షన్ కమిషన్ నిఘా

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ప్రస్తుత తరుణంలో సామాజిక మధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ట్విట్టర్లలో వచ్చే పోస్టింగ్లు కామెంట్లపై ప్రస్తుతం ఎలక్షన్ కమిషనర్ పూర్తిగా నిఘా పెట్టింది. చేతిలో సెల్‌ఫోన్ ఉంది కదా.. అని సోషల్ మీడియాలో ఎమోషనల్ అయ్యే రాజకీయాలపై ఎటువంటి కామెంట్లు చేసిన, ఎవరైనా పెట్టిన పోస్టింగ్‌లపై కటువుగా ఖండించినా ఊచలు లెక్క పెట్టాల్సిందే..



అరచేతిలో ప్రత్యక్షమవుతున్న అంతర్జాలం...

సౌకర్యవంతం పారదర్శకతకు వేదికగా నిలిచిన అంతర్జాలం ప్రపంచంలో భాగమైంది. నేడు సెల్‌ఫోన్ లేని వ్యక్తి లేడు.. సోషల్ మీడియా యాప్స్ లేని స్మార్ట్‌ఫోన్లు లేవంటే అతిశయోక్తి కాదు.. ప్రపంచంలోనే ఏ మూలన ఏం జరుగుతుందో క్షణాల్లో అరచేతిలో ప్రత్యక్షమవుతున్న కాలమిది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు మూసధోరణి ప్రచార విధానాలకు స్వస్తి పలుకుతున్న తరుణం.. ఓటర్లను ఆకట్టుకోవడానికి అరచేతిలో మొబైల్ ఆయుధాన్ని వినియోగించుకుంటున్నారు. సామాజిక మధ్యమాలపై పట్టు ఉన్న నాయకులు తామే స్వయంగా ఖాతాలను నిర్వహిస్తుండగా,, మరికొందరు నాయకుల ఖాతాలను ప్రధాన అనుచరులు నిర్వహిస్తున్నారు.. చిత్రాలు, వీడియోలు, ప్రచారం, ప్రత్యర్థులపై విమర్శలు కౌంటర్లు ఇస్తూ ముందుకు సాగుతున్నారు..

సమాచార వ్యూహం...

ఓటర్లను ఆకట్టుకోవడానికి రూపొందించిన సమాచారంలో సజనాత్మకతను జోడిస్తున్నారు. ఓటర్లు తమకు అనుకూలంగా మారడానికి అవసరమైన సమాచారాన్ని జోడించడానికి వ్యూహాలు రచిస్తున్నారు. ఓటర్లు సైతం వెబ్‌సైట్ల ద్వారా కొంత సమాచారం తెలుసుకోవాలని యోచిస్తుండగా వివిధ పార్టీల అభ్యర్థులు ప్రత్యక్షంగా వెబ్‌సైట్లు రూపొందించుకుంటున్నారు. ఫేస్‌బుక్,, ట్విట్టర్, వాట్సాప్ ఇలా సోషల్ మీడియాను ఎక్కువగా అంటిపెట్టుకొని యువ ఓటర్లను ఆకర్షించే దిశగా పార్టీల వ్యూహాలు నేడు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లే దిశగా...

ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ బిజెపిలతోపాటు ఇతర పార్టీలు వీటితో పాటు పసుపు ఎర్రజొన్న పంటలకు గిట్టుబాటు ధరలు సాధించుకోవడం సమస్య తీవ్రతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దష్టికి తీసుకెళ్లడం కోసం రైతులు సోషల్ మీడియాను ప్రధాన ప్రచార అస్త్రంగా వాడుకుంటున్నారు.

నాటి ప్రత్యర్థి.... నేటి పార్టీ అభ్యర్థి...

గతంలో ప్రత్యర్థిగా ఉన్న అభ్యర్థి నేడు పార్టీ అభ్యర్థిగా మారిన... గతంలో అభ్యర్థి చేసిన విమర్శనలను సోషల్ మీడియాలో వీడియోలుగా ప్రత్యర్థులు వైరల్ చేస్తుండడం హల్చల్ అవుతున్నవి. గతంలో పార్టీలు మారడాన్ని పెద్దగా ఎవ్వరూ పట్టించకపోయేది కాదు.. కండువా మారడం ఒక్కటే కనిపించేది. పార్టీ వేదిక మారిన తర్వాత గత విమర్శలను అంతా మరిచిపోయేవారు..ప్రస్తుతం సోషల్ మీడియా నాటి ప్రసంగాన్ని గుర్తుచేస్తుంది. గతంలో చేసిన తీవ్ర విమర్శల పార్టీ మారిన సర్దుకుపోతున్న పరిస్థితి ఎవరికి చెప్పుకోలేని లోలోన మదనపడే బాధలు వర్ణనాతీతం.

మీడియా మానిటరింగ్ కమిటీ... గ్రూపు అడ్మిన్‌లపై కేసులు..

సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపై ఎన్నికల అధికారులు ప్రతి జిల్లా కేంద్రంలోనూ ప్రత్యేక మీడియా మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసినారు ..ఒక చేతిలో లోగో మైకులు పట్టుకొని సెల్ ఫోన్లో ద్వారా వీడియోలు తీస్తూ యూట్యూబ్ ఛానల్ లో పెడుతున్న వార్తలపై ఎన్నికల అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో వాట్సాప్ గ్రూపులలో సభ్యులు ఎవరైనా రెచ్చగొట్టే కామెంట్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నాయకుల ప్రసంగాలు వైరల్ చేసిన వారితో పాటు ఆ గ్రూపు అడ్మిన్‌లపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయనున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

కొనే వారే బలి..
విక్రయించే వారిపై చర్యలేవి..?

- మద్యం విక్రయించే వారికి చుట్టాలుగా ఎక్సైజ్ చట్టాలు

నవతెలంగాణ-మద్నూర్



అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

ఎక్సైజ్ చట్టాలు.. మద్యం విక్రయించే వారికి చుట్టాలుగా మారాయని ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్న అధికారులు.. అవే నిబంధనలను పాతరేసి అధికంగా మద్యం విక్రయిస్తున్న మద్యం దుకాణాదారులపై ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

మద్యం సేవించే వ్యక్తులు మద్యం కొనుగోలు చేస్తే రసీదు ఇవ్వాలి. నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు పైబడిన వారికే అమ్మకాలు జరపాలి. మహిళలకు అమ్మకూడదు. ఒక వ్యక్తి ఎన్ని బాటిళ్లు కొనాలి వారికి ఎన్ని ఇవ్వాలి అని నిబంధన ఉన్నప్పటికీ అలాంటి నిబంధనలు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏ మాత్రం అమలు పరచడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మద్నూర్ మండలంలో శనివారం సాయంత్రం నాలుగు కాటన్ల లిక్కర్ పట్టుబడ్డదే నిదర్శనం. ఎందుకంటే ఒకే వ్యక్తి కాటన్ల కొలది మద్యం కొనుగోలు చేయడానికి ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఆస్కారమే లేనప్పటికీ వైన్స్ అమ్మకందారులు ఒకే వ్యక్తికి నాలుగు కాటన్ల మద్యం ఎలా ఇచ్చారు. అలాంటి వారికి నిబంధనలు లేవా కొనేవారు బలి కావాలి అమ్మే వారిపై చర్యలు ఏవి అనే చర్చలు మండల ప్రజల్లో ఎక్సైజ్ శాఖ అధికారుల పని తీరుపై జోరుగా వినిపిస్తున్నాయి. 'కొన్నోడు బలి కావాలి. అమ్మే వారిపై చర్యలేవి? అని ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లైసెన్స్ జారీ చేసిన సమయంలో హెచ్చరికలు జారీ చేస్తున్నా.. అమల్లో మాత్రం తేడా చూపిస్తున్నారు.

ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల మూలంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల మద్యం అమ్మకాలను ఎక్సైజ్ శాఖ నిషేధించింది. అయినప్పటికీ ఒక్కొక్క వ్యక్తి 4 కాటన్లు మద్యం తీసుకు వెళ్లడానికి వై న్స్ అమ్మకం దారులు ఏ విధంగా అనుమతి ఇ చ్చారు. ప్రస్తుతం ఎన్నికల సమయం పకడ్బందీ నిబంధనలు అమలుపరిచే ఎక్సైజ్ శాఖ అధికా రులు ఒక వైపే చర్యలు తీసుకోవడం మరోవైపు చర్యలు చేపట్టకపోవడం మండల ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పట్టుబడ్డ మద్యం ఎక్కడ కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన రసీదులు ఎక్కడ పట్టుబడ్డ వ్యక్తికి ప్రశ్నిస్తే ఎక్కడి నుండి కొనుగోలు చేసినది ఆయన చెప్తా డు ఆయన చెప్పే మాటలు వినకుండా అమ్మిన వైన్స్ దారులపై ఎలాంటి చర్యలు చేపట్టకపో వడం వైన్స్ మద్యం అమ్మకాల పట్ల ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. మొదట అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి అక్కడే నిబంధనలు పాటిస్తే కొనేవారు ఎలాగైనా పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేయలేక పోతారు. వైన్స్ లో ఉల్లంఘన జరుగుతుంటే కొనుగోలుదారులపై చట్టాలు అమలు చేయడం ఏమిటి అనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తం అవుతుంది. నాలుగు కాటన్ల మద్యంపై ఎక్కడైతే కొనుగోలు చేశారో ఆ వైన్స్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులకు కోరుతున్నారు.